**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.13.12.2021**

# వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుసుమ హరనాధ మందిరంలో జరిగిన దొంగతనం కేసులో పాత అంతర్ రాష్ట్ర నేరస్థుడు అరెస్ట్

***నిందితుడి వద్ద నుండి 18 కేసులలో రూ.60,09,538 లక్షల విలువ గల 224.71 గ్రాముల బంగారం మరియు 80.256 కేజీల వెండి స్వాధీనం***

ఈ మధ్య కాలంలో నగరంలోని వివిధ మందిరాలలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు పాత నేరస్థులు, జైలు నుండి విడుదలైన నేరస్థులు మరియు అనుమానాస్పద వ్యక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ది.26.11.2021వ తేదీన విజయవాడ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుసుమ హరనాధ మందిరంలో దొంగతనం జరిగినట్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్.నెం.520/2021 సెక్షన్ 457, 380 ఐ.పి.సి. కేసునమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. ఇదే మందిరంలో డిసెంబర్ 2020వ సవంత్సరంలో కూడా చోరీ జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్‌గా శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు భాధ్యతలు తీసుకున్న తరువాత కుసుమ హరనాధ మందిరంలో జరిగిన నేరంపై ప్రత్యేక దృష్టి పెట్టి నేరాన్ని చేదించమని వెస్ట్ డి.సి.పి. శ్రీ బాబురావు గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. వారి ఆదేశాల మేరకు వెస్ట్ ఏ.సి.పి. డా॥ హనుమంతరావు గారి పర్యవేక్షణలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ.లు శ్రీ శంకర్, శ్రీ ఆర్.వి.ఎన్.మూర్తి మరియు వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరం జరిగిన ప్రదేశంలో నేరం జరిగిన తీరును, క్లూస్‌టీమ్ ద్వారా సేకరించిన ఆధారాలు, నేరస్థలము మరియు వివిధ ప్రదేశాలలో ఉన్నటువంటి సి.సి. కెమెరా ఫుటేజ్ ఆధారంగా అన్ని కోణాలలో దర్యాప్తును కొనసాగించి నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేసి నిందితుని వాగ్మూలం ఆధారంగా ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో మందిరాలలో నేరాలకు సంబంధించిన 18 కేసులలో ***రూ.60,09,538 లక్షల విలువ గల 224.71 గ్రాముల బంగారం మరియు 80.256 కేజీల వెండి స్వాధీనం*** చేసుకోవడం జరిగింది.

**<u>నిందితుడి వివరాలు:</u>**

1) సికింద్రాబాద్, తూకారం గేటు ప్రాంతానికి చెందిన అంగోత్ రాములు నాయక్(64)

విచారణలో.. పై నిందితుడు పాత నేరస్థుడు, ఇతను ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రలలో వివిధ మందిరాలలో దొంగతనాలకు పాల్పడినాడు. ఇతడు గతంలో 2011వ సంవత్సరం కృష్ణాజిల్లా అవనిగడ్డ పోలీస్ స్టేషన్ పరిధిలో సూర్య దేవాలయంలో నందు బంగారం మరియు వెండి వస్తువులు దొంగిలించిన కేసులో అవనిగడ్డ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపగా సదరు కేసులో జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చిన తరువాత తనకు ఉన్న వ్యసనాల వలన తేలికగా డబ్బులు సంపాధించాలనే దురుద్దేశ్యంతో మరలా నేరాలకు పాల్పడటం జరిగింది. ఈ క్రమంలో నిందితుడు 2018వ సంవత్సరం నుండి ఇప్పటి వరకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఐదు జిల్లాలో ***(పశ్చిమగోదావరి జిల్లా, గుంటూరు జిల్లా, ప్రకాశం జిల్లా, విజయవాడ, మరియు నల్గొండ జిల్లాలో)*** 14 పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో 18 మందిరాలలో నేరాలకు పాల్పడి ఇప్పటి వరకు ఎవరికీ దొరకకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు.

**<u>నేర చేసిన విధానం:</u>**

నిందితుడు వివిధ ప్రాంతలలో ఉన్న మందిరాలలో ముందుగా సందర్శంచి అక్కడ జరుగుతున్న కార్యక్రమాలలో పాల్గొని అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని రాత్రి సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా తనతో తీసుకుని వచ్చిన ఒక ఇనుప రాడ్డుతో బలవంతంగా మందిరం తాళం విరగకొట్టి లోనికి ప్రవేశించి, మందిరం లోపల ఉన్నటువంటి వెండి మరియు బంగారంపు ఆభరణాలను దొంగిలించి వాటిని తీసుకుని నేరం చేసిన ప్రాంతానికి కొంత దూరంలో దాచిపెట్టి మరలా కొద్దిరోజుల తరువాత వాటిని తీసుకుని, సదరు బంగారం మరియు వెండి వస్తువులను రాయితో చితకగొట్టి వాటి ఆకారాలు మర్చి బ్యాగులో వేసుకుని నిందితుడి అవసరాల మేరకు కొద్ది కొద్దిగా అమ్ముకుని వచ్చిన నగదును తన విలాసాలకు వాడుకునేవాడు.

*(మిగతాది తరువాత పేజీలో....)*

**నేరం చేధించిన విదానం:**

వన్‌టౌన్ పోలీసు వారికి వచ్చిన ఫిర్యారు మేరకు కేసు నమోదు చేసి పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు వెస్ట్ డి.సి.పి. శ్రీ బాబురావు గారి పర్యవేక్షణలో వెస్ట్ ఏ.సి.పి. డా॥ హనుమంతరావు గారి నేత్రుత్వంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటేశ్వర్లు, ఎస్.ఐ. శ్రీ శంకర్, శ్రీ ఆర్.వి.ఎన్.మూర్తి మరియు వారి సిబ్బందితో దర్యాప్తు చేస్తున్న క్రమంలో నిందితుడు నేరస్థల పరిసరప్రాంతాలలో సి.సి.కెమెరాల నిడివిలో నేరస్థుడు సంచరించిన ప్రాంతం మరియు నిందితుడి ఆకారం ఆధారంగా ది.12.12.2021వ తేదీన విజయవాడ ప్రకాశం బ్యారేజ్ సమీపంలో అనుమానంగా సంచరిస్తున్న నిందితుడిని గుర్తించి అతని వాగ్మూలం మేరకు వివిధ మందిరాలలో 18 నేరాలకు సంబంధించిన చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపడం జరిగింది.

**స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు:**

1) రూ.49.75 లక్షల విలువ గల 80.256 కేజీల వెండి.
2) రూ.10.33 లక్షల విలువ గల 224.71 గ్రాముల బంగారం.
మొత్తం వాటి విలువ రూ.60.09 లక్షల విలువ గల ఆభరణాలు స్వాధీనం.

**నేరాల వివరాలు:**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం:**

1) పశ్చమగోదావరి జిల్లాలోని తణుకు రూరల్, చేబ్రోలు మరియు ఆకివీడు పోలీస్ స్టేషన్ పరిధిలలో 3 మందిరాలలో నేరాలు.
2) గుంటూరు జిల్లాలోని సత్తిన పల్లి, పిడుగురాళ్ళ, నకిరేకల్, కొల్లిపర, తెనాలి, నగరం పాలెం, చేబ్రోలు మరియు వినుకొండ పోలీస్ స్టేషన్ పరిధిలలో 10 మందిరాలలో నేరాలు.
3) విజయవాడ నగరలోని వన్‌టౌన్ మరియు గన్నవరం పోలీస్ స్టేషన్‌ల పరిధిలలో 3 మందిరాలలో నేరాలు
4) ప్రకాశం జిల్లాలోని నాగులపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని 1 మందిరంలో నేరం.

**తెలంగాణ రాష్ట్రం:**

5) మిర్యాల గూడా పోలీస్ స్టేషన్ పరిధిలోని 1 మందిరంలో నేరం.

మొత్తం నిందితుడు 18 మందిరాలలో నేరాలకు పాల్పడటం జరిగింది.

పై కేసు దర్యాప్తులో భాగంగా నిందితుడిని గుర్తించి అరెస్ట్ చేయడంలో చురుగ్గా వ్యవహరించిన విధి నిర్వహణలో ప్రతిభ చూపిన పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ కాంతి రాణా టాటా, ఐ.పి.ఎస్., గారు అభినందించడం జరిగింది.

-- xx --